జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :333 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 21 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి



హైదరాబాద్:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



2లో..

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

### నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు.



2లో..

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు



2లో..

## కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

### సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత

### భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక

## పెద్దారెడ్డికి హైకోర్టు షాక్

### తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి నిరాకరణ





అమరావతి: వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు డివిజన్ బెంచ్ షాక్ ఇచ్చింది. తాడిపత్రి వెళ్లేందుకు ఆయనకు భద్రత కల్పించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దారెడ్డికి నోటీ-సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై అనంతపురం ఎస్పీ జగదీష్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ పిటీ-షన్ దాఖలు చేశారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేసింది.



## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

### జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు

### రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్

### రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు

అమరావతి: రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ-ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు- చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.





## శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు

### పదివేలమంది ఆడపడచులకు సారెతో పాటు చీర

### పిఠాపురం మహిళలకు పవన్ కానుక

అమరావతి: శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వత్రం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది.



## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

### 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్: రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం
సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.



## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద

నంద్యాల: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరిగింది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 4,69,482 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం నుంచి 4,41,237 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,192 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పది స్పిల్ వే గేట్లను 14 అడుగులు ఎత్తి 3,45,730 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా ప్రస్తుతం 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది.

# మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం



హైదరాబాద్: రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు



హైదరాబాద్: మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే

మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ



హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం
జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు




హైదరాబాద్:పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి
వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

## ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా



న్యూఢిల్లీ:తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# పేదలపక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఏ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం. ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలిగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మోహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం
చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# నవోదయం'తో సారా నిర్మూలన

**కర్నూల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌అసిస్టెంట్ కమిషనర్ పి. హనుమంతరావు**

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్ )**



నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు బాట వేద్దామని నాటు సారా తయారు చేసేవారు, తయారీకి సహకరించిన వారిపై పీడీ చట్టాన్ని అమలు చేసి చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమిషనర్ పి. హనుమంతరావు పేర్కొన్నారు. పత్తికొండ మండలం జెఎం తాండా గ్రామంలో ఎక్సైజ్ శాఖ సీఐ,సువర్ణ లత,, పత్తికొండ టౌన్ సిఐ జయన్న, ఎస్సైలు,,ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారాపై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూ లన కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు నిర్వహించి నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన పెంచడం జరుగు తుందన్నారు. నాటుసారా వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయని, భవిష్యత్తు తరాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. నాటుసారాను అరికట్టి ప్రజలందరినీ ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని చెప్పారు. నాటు సారా తయారు చేయడం ఆపేసిన వారికి ఆర్థికంగా రుణాలు అందించడం వ్యాపారాలను ప్రారంభించేందుకు సహాయాన్ని అందించడం వంటి చర్యలు తీసుకుంటుందన్నారు. తాను చదువుకునే వయసులో తన గ్రామంలో నాటు సారా వల్ల ఎన్నో ఇబ్బందులు కళ్ళారా చూశానని ప్రస్తుతం అటువంటివేవీ లేకుండా ప్రజలందరూ జీవనోపాధి వైపు నడిచారని మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని మంచి వ్యాపారాలు చేసుకుంటూ బతుకుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. నాటు సారా అమ్మే వారికి, కొనేవారికి భవిష్యత్తులో సంక్షేమ పథకాలు లభించే పరిస్థితి ఉండదని దీనిని దృష్టిలో పెట్టుకొని నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం కొనుగోలు చేయడం ఆపేయాలని సూచించారు. ఎక్కువ మొత్తంలో బెల్లం అమ్మి నాటు సారా తయారీకి సహకరిస్తే వారి మీద పీడీ చట్టాన్ని అమలు చేస్తామని, నాటు సారా తయారు చేసేందుకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించిన వారి మీద కూడా పీడీ చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలపై ఫిర్యాదులను, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్-14405కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. కార్యక్రమంలో చివరిగా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు నాటుసారా నిర్మూలనకు కట్టుబడి ఉంటానని తన వంతు బాధ్యతగా నాటు సారా నిర్మూలించేందుకు కృషి చేస్తానని తెలిపే ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భార్గవ్,సర్పంచ్ ముజిబుర్ రెహమాన్ మరియు పిఎం తాండా లక్ష్మా నాయక్ మరియు జిల్లా ఎస్టీ అధ్యక్షుడు సోమ్లా నాయక్, స్థానిక యువకుడు భీమా నాయక్ మరియు రవి నాయక్ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..!

### భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు!



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్దతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన చైనా విదేశాంగ మంత్రి

**ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం**

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు
ఉద్రిక్తతలు తగ్గించి, ద్వైపాక్షిక సంబంధాలు. మెరుగుపరచడమే లక్ష్యం
భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ.
షాంఘై సహకార సంస్థ సదస్సు ముందు ఈ పర్యటనకు ప్రాధాన్యం

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.
అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు,
అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు, అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.
ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ ఎస్‌సీఓ, శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

## పత్తికొండ పట్టణంలో ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ



**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఈ ఓ ఆర్ డి నరసింహులు ,మలేరియా సబ్ యూనిట్ అధికారి ,వెంకటేశ్వర్లు సూపర్వైజర్లు సాయి బాబా, ఆధ్వర్యంలో పత్తికొండ గ్రామ పంచాయతీ నుండినాలుగు స్తంభాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ. మన చుట్టుపక్కల పరిసరాలలో మురికినీళ్లు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వంటి వ్యాధులు రాకుండా దోమతెరలు వాడి రక్షణ పొందాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రకాష్, గంగ, రత్నమ్మ, వరలక్ష్మి, రమేష్ ఎల్ హెచ్ పి లు ఆశలు పాల్గొన్నారు

## వినాయక చవితి ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**పిడుగురాళ్ల ఎస్ హెచ్ ఓ వెంకట్రావు వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 20 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈనెలలో జరిగే వినాయక చవితి పండగ పురస్కరించుకొని మండపం వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డీజే అనుమతి లేకుండా శబ్దకాలుష్యాన్ని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని సి.ఐ వెంకట్రావు అన్నారు.అదేవిధంగా వినాయక నిమజ్జనం సమయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఊరేగింపులు జరుపుకోవాలని, అలా కాకుండా పార్టీ జెండాలు ఊపుకుంటూ, ఒకరినొకరు రెచ్చగొట్టే ధోరణిలో ప్రవర్తిస్తే ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని సీఐ వెంకటరావు తెలిపారు.
ఈ ఏడాది జరిగే వినాయక చవితిలో మండప నిర్వాహకులు తప్పనిసరిగా అఫిడవిట్ ను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో ఇవ్వాలన్నారు. మండపంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్న సి.ఐ వెంకట్రావు అన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో విగ్రహ మండపం తప్పనిసరిగా ఏర్పాట్లు చేయాలని సిఐ అన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఖచ్చితంగా పార్కింగ్ ఏర్పాట్లలలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఊరేగింపు సమయంలో దేవాలయాలు, చర్చిలు, హస్పిటల్స్ మరియు నిర్దేశిత ప్రదేశాలలో నిశ్శబ్దాన్ని పాటించాలన్నారు. పోలీసులు విధించిన నియమనిబంధనలను అతిక్రమించి అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆటంకం కలిగిస్తే కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. వినాయక
చవితిని ప్రశాంతమైన వాతావరణంలో కేవలం దేవునిపై భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవలని కోరిన సి.ఐ వెంకట్రావు పిడుగురాళ్ల పట్టణ మరియు మండల ప్రజలకు సూచించారు. విలేకర్ల సమావేశంలో సిఐ వెంకటరావుతోపాటు అర్బన్ ఎస్ఐ శివ నాగరాజు, రూరల్ ఎస్సై మోహన్ పాల్గొన్నారు.

## అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి..

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..**

**సిపిఐ, ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో కుళ్ళిన పంట పొలాల పరిశీలన అనంతరం ధర్నా..**

**ఉదయం న్యూస్ దేవనకొండ ఆగస్టు 20**




అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో రైతులతో కలిసి అధిక వర్షాల కారణంగా కుళ్ళిపోయిన పంట పొలాలను పరిశీలించి అనంతరం రైతులను సమీకరించి మండల వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 40వేల నుండి 60 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం మండల నాయకులు వై.శేఖర్, వీ. రాజశేఖర్, కృష్ణ,వీరస్వామి, రఫీ, రషీద్, మహబూబ్ భాష, నరసింహ, దస్తగిరి, రామంజి, లోకేష్, రాము, నరేష్, హనుమంతు, మురళి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

**వనపర్తి**



నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు.
పోలీస్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. శ్రీరంగాపూర్ మండలంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు.
రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక
శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జి సీఐ, నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి , పెబ్బేరు రెండవ ఎస్సై, దివ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## మైదుకూరు నియోజకవర్గ కూటమి నాయకులకు మరియు కార్యకర్తలకు అందరికీ నమస్కారములు...



మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌ// శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి 21/08/2025 అనగా గురువారం మైదుకూరు నియోజకవర్గ పర్యటన వివరాలు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయన పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం
ఉదయం 11.00 గంటలకు:లి చాపాడు మండలం అల్లాడుపల్లె నందలి టీటీడీ కళ్యాణ మండపం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (అల్లాడుపల్లె) చైర్మన్ గా మార్తాల నరసింహా రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు . అనంతరంమధ్యాహ్నం 12.30 గంటలకు:లి బ్రహ్మంగారిమఠం టౌన్ నందలి సహకార సొసైటీ కార్యాలయం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సోమిరెడ్డి పల్లె) చైర్మన్ గా యల్లటూరు సాంబ శివా రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు . ఆ తరువాత
మధ్యాహ్నం 3.00 గంటలకు:లి దువ్వూరు టౌన్ నందలి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (దువ్వూరు) చైర్మన్ గా పోలు రామమోహన్ రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు . అక్కడి నుండి సాయంత్రం4.00 గంటలకు మైదుకూరు మున్సిపాలిటీ మార్కెట్ సర్కిల్ దగ్గర సిండికేట్ బ్యాంక్ నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (మైదుకూరు) చైర్మన్ గా పాశం మారుతి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు . అనంతరం వారి తనయుడు ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారితో కలిసి సాయంత్రం 5.00 గంటలకు మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్ బస్టాండ్ దగ్గర తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, సంక్షేమానికి నిర్వచనం, మహానుభావుడు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.తదుపరి కార్యక్రమం వివరాలు తెలియజేయగలమని కార్యాలయ నిర్వాహకులు తెలిపారు.
కావున కూటమి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మరియు పార్టీ అభిమానులు పాల్గొన వలసినదిగా కోరుచున్నాము....

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్

**రామగుండం ప్రతినిధి, ఉదయం న్యూస్**



నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు.
ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 51సార్లు డిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి లేదు' ముందుచూపు లేదు.?

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చిండు
రేవంతుకు అందాల పోటీ మీద పెట్టిన శ్రద్ధ, యూరియా మీద లేదాయె,ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా, ఇంతటి దుస్థితి తెచ్చిండు రేవంత్ రెడ్డి
కెసిఆర్ రైతులకు అగ్ర తాంబూలం వేస్తే.. రేవంత్ రైతు లను అత:పాతాళంలో పడేశారు.
కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగాడు రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తుంది.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదుఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తీరగ నివ్వం..ఎక్కడిక్కడ అడ్డుకుంటాం.
వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాంసిద్దిపేట జిల్లా, నంగునూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా హరీష్ రావు కామెంట్స్:
రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారురైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు,
కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం వేస్తే రేవంత్ ప్రభుత్వం అందపాతలానికి తొక్కిందని
రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభ కర్ణుడిల నిద్రిస్తుంనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో చెప్పులు లైన్ ల పెట్టే పరిస్తితి నుండి కేసీఆర్ ప్రభుత్వంలో చెప్పు లకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది.
కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు
వడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.
రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి
రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్పఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్ కు ఆ చేతులే గుణపాఠం చెపుతాయి.అందాల పోటీలకు మీటింగ్ లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్ లు పెట్టడంట్లేదు
రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి ,బడేబయ్ చోటబాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు
కాంగ్రెస్ బీజేపీ ఎంపీ లు ఏం చేస్తున్నారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు.51సార్లు డిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చి దమ్ములేదు,ఆయనకు ముందుచూపు లేదు
రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటాం
రేవంత్ నోరు విప్పితే కేసీఆర్ తిట్టుడు తప్ప ఏం లేదు, వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వ అండ

### మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 20 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పాఠశాల విద్యాశాఖ బి సమగ్రశిక్ష, సహిత విద్యా విభాగం పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కొరకు జరిగిన నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్సుల కింద సంవత్సరానికి 6వేలు రూపాయలు అందించటమేకాకుండా, ప్రతి నెలా 6వేలు పింఛన్లు మరియు ఉచితంగానే ఉపకరణాలు ఇస్తున్నారు అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిడుగురాళ్ల మున్సిపల్ కమీషనర్ ఇరువురి. శ్రీనివాసులు మాట్లాడుతూ, పింఛన్లు రాని, అర్హులైన దివ్యాంగులు అప్లై చేసుకోవాలని సూచించారు. జిల్లా ఐ.ఈ.డి. కోర్డినేటర్ ఆర్.సెల్వరాజ్ శిబిరాన్ని ఏర్పాటు చేసి వచ్చిన దివ్యాంగులకు వారి తల్లిదండ్రులకు టీ, స్నాక్స్, భోజనం ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపునకు
260 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, పట్టణంలోని ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రం భవిత రీసోర్స్ పర్సన్స్ అజిత్ కుమార్, హరికుమార్, ఆయాలు, డాక్టర్లు నితిన్ పాల్గొన్నారు.

## నన్నారి యూనిటీ ప్రారంభించిన గిరిజన శాఖ మంత్రి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఆగస్టు 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, శిశు మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మరియు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆత్మకూర్ పట్టణ మూలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులతో నన్నారి యూనిట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు అడవిలో లభించు సహజ సిద్ధ మైన వనమూలికలను సేకరించి నన్నారిని తయారుచేసి శీతల పానీయాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే ఆరోగ్యానికి కూడా మంచిదని ఆమె తెలిపారు. అదేవిధంగా వివిధ కార్యక్రమాలలో ప్రభుత్వపు నామినేటెడ్ పదవిని పొందిన ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ( %ఖాజా% చైర్మన్ ) %ఖా%.షహబుద్దీన్ వీరితో పాటు మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివ రామిరెడ్డి నంద్యాల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు %జ%.కలిముల్లా ఆన్సర్ , హాబీబుల్లా అమృల్లా జలీల్ గారు, గౌండ బాషా తదితరులు పాల్గొనడం జరిగినది.



## ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ప్రపంచ దోమల నివారణ దినం సందర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ ఎన్.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల ఎన్నో వ్యాధులు సంభవిస్తున్నాయని,అందువల్ల వాటి నివారణకు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడి దోమల బారి నుండి రక్షించుకోవాలని ఆయన సూచించారు.ఎక్కడైనా మురికిగుంటలలో దోమలు ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ వేసి నివారించుకోవచ్చు అన్నారు.ఈ ర్యాలీ బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వెంకటరెడ్డి, రామలక్ష్మమ్మ, వీరజ్యోత్స్న,విజయలక్ష్మి,ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం పొలాల్లో వరి నాట్లు వేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 20 :**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామంలోని పంట పొలాలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సందర్శించి పరిశీలించారు. పంట పొలాల పరిస్థితుల గురించి అక్కడి రైతులను, వ్యవసాయ కూలీలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు వ్యవసాయ కూలీలతో పాటు కలిసి పొలంలో వరి నాట్లు వేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు గురజాల నియోజకవర్గం ఆర్డీవో మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి ఎం. జగ్గారావు, పిడుగురాళ్ల వ్యవసాయ శాఖ ఏ డి ఏ శ్రీకృష్ణదేవరాయలు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, వీరాపురం గ్రామ విఆర్వో దేవ సహాయం, సచివాలయం రైతు భరోసా కేంద్రం హనుమంతరావు, వీరాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల సదాశివరావు, గ్రామ రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బనవాసి సమన్వయకర్తలు



**మద్దికేర:ఉదయం న్యూస్:**

మండల కేంద్రమైన మద్దికేర మండలం నందు అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను కెవికె బనవాసి సమన్వయకర్త కే రాఘవేంద్ర చౌదరి, డిఏఏటిటిసి సమన్వయకర్త సుజాత లు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వారు పంట పొలాలను పరిశీలించారు.వర్షం వలన దెబ్బతిన్న పంటలకు తగు సలహాలను, సూచనలను రైతులకు తెలియజేశారు. కంది పంటలో అధిక తేమను తట్టుకోవడానికి 500 ఎంఎల్ నానో డిఏపి,500 ఎంఎల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలని తెలిపారు.అదే విధంగా 500 గ్రాముల సిఓసి ను మొక్కల వేర్లు తడిచేలాగా పిచికారీ చేసుకోవాలని వారు తెలియజేశారు. ఆముదంలో కాయకుళ్ళు తెగులు నివారణకు ఏంట్రాకల్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఫిప్రోనిల్ మరియు ఇమిదాచేలోప్రిడ్ పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రవి, వ్యవసాయ విస్తరణ అధికారి భోజరాజ్, విఏఏ ఆనంద్,వంశీ,ఎంపీఈవో హేమసుందర్ రెడ్డి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత వేతనాలు అందజేయాలి

### ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణ

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, ఆగస్టు 20:**



,2024-2025 ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణలో నిర్దేశిత వేతనాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు.బుధవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) సమావేశ మందిరంలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి దినసరి వేతనాల స్థిరీకరణ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఎన్.ఎమ్.ఆర్ టెక్నికల్/ నాన్ టెక్నికల్ వేతనాలు స్థిరీకరించారు. నాన్ టెక్నికల్ స్కిల్డ్ రూ 629/- సెమీస్కిల్డ్ రూ. 524/-, అన్ స్కిల్డ్ రూ. 472/- గా స్థిరీకరణ చేయగా, టెక్నికల్ ఐటిఐ క్వాలిఫికేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ 739/-, ఎల్సిఈ / ఎల్ఎమ్ఈ / ఎల్ఈఈ వర్క్ ఇన్స్పెక్టర్కు రూ. 1022/- బిఈ ( సివిల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్)కు రూ. 1315/- లుగా స్థిరీకరణ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ స్థిరీకరణ జూలై 1, 2024 నుండి జూన్ 30, 2025 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం వర్తిస్తుందన్నారు.ఈ సమావేశానికి లేబర్ ఆఫీస్ సహాయ కమిషనర్ టి సుజాత, ముఖ్య ప్రణాళిక అధికారి పి ప్రసాద్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. టి ప్రతాప్, ఇరిగేషన్ ఎస్సీ ఆర్. నాగేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి డా. ఎమ్ తులసి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎ ప్రేమ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## నన్నారి యూనిటీ ప్రారంభించిన గిరిజన శాఖ మంత్రి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఆగస్టు 20**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, శిశు మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మరియు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆత్మకూర్ పట్టణ మూలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులతో నన్నారి యూనిట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు అడవిలో లభించు సహజ సిద్ధ మైన వనమూలికలను సేకరించి నన్నారిని తయారుచేసి శీతల పానీయాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే ఆరోగ్యానికి కూడా మంచిదని ఆమె తెలిపారు. అదేవిధంగా వివిధ కార్యక్రమాలలో ప్రభుత్వపు నామినేటెడ్ పదవిని పొందిన ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ( %PACS% చైర్మన్ ) %A%.షహబుద్దీన్ వీరితో పాటు మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివ రామిరెడ్డి నంద్యాల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు %C%.కలిముల్లా ఆన్సర్ , హాబీబుల్లా అమృల్లా జలీల్ గారు, గౌండ బాషా తదితరులు పాల్గొనడం జరిగినది.

## లకోరి ఆటలో జాతీయస్థాయికి ఎన్నికైన చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



కడప జిల్లా మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ నందు జరిగిన మూడవ రాష్ట్రస్థాయి లకోరి ఆటల పోటీలలో సీనియర్స్ బాయ్స్ విభాగంలో నంద్యాల జిల్లా మూడవ స్థానం సాధించినది.
జిల్లాస్థాయి జట్టులో చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నుండి నిరంజన్,హరి మరియు నర్సింహులు అనే ముగ్గురు విద్యార్థులు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పాటల పోటీలకు ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఐడి కృష్ణశాస్త్రి, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నారాయణ మూర్తి, శివశంకర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## లబ్బురు ఏకలవ్య పాఠశాలలో విదర్థినిలు కష్టాలు.

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు 20:**



ఆగస్టు జిల్లాలో ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు. భవనాలు పూర్తి కాకుండా విద్యార్థులను ఆ పాఠశాలలో తరలించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న స్కూల్ యాజమాన్యం. పట్టించుకోని అధికారులు ఆ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్.
విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు అధికారులకు ముందు ప్రాధేయపడి అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించవద్దని చెప్పిన వినకుండా విద్యార్థులను లబ్బురు పాఠశాలకు తరలించడంతో అసంపూర్తి భవనాలు, వర్షాలు పడుతుండడంతో రూముల్లో నీరు కారిపోయి, మరియు నీరు లేక సకాలంలో భోజనాలు పెట్టక, వర్షపు నీరు సేకరించి వంటలు వండాలని, స్కూల్ యాజమాన్యం చెప్పినట్టు అర్ధాకలతో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘానికి ఫిర్యాదు చేశారని అన్నారు. అసంపూర్తి భవనాలకు విద్యార్థులం తరలించి విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న, స్కూల్ యాజమాన్యం సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవాలని, మరియు ఇక్కడ స్కూల్ విషయాలు బయట చెప్పితే బాగుండదని విద్యార్థులకు భయభ్రాంతుల గురిచేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదిక' ఫిర్యాదు లను అత్యధిక ప్రాధాన్యత తో పరిష్కరించాలి

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి ప్రజా**



ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ గారు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం"( పి జి ఆర్ ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 149 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, పాల్గొన్నారు.

# చిరంజీవి గారి స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయడంలో మెగా అభిమానులు చిరంజీవి గారి స్ఫూర్తి

**టీడీపీ నేత సుధా దుర్గాప్రసాద్**

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకుకడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ మరియు కడప మెగాభిమాని వెంకట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా సంస్థల అధినేత మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుధా దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా కడప ప్రకాష్ నగర్ లోని జె.ఎస్.ఓ.ఎస్. చిల్డ్రన్స్ హెూమ్ నందు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల సేవా కార్యక్రమాలలో భాగంగా నాలుగోవ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలోగణేష్, అంజి, పోలదాసు నాగరాజు, బాలు నాయక్, కుమార్ నాయక్, రాజేష్, గోపాల్ నాయక్, తరుణ్, రామ్ చరణ్, హర్షవర్ధన్, మురళీ పవన్ చందు, శివ, చరణ్, పండు, దినేష్, టీలు, లడ్డు, నాగార్జున, ప్రణయ్, మరియు ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు

ముందుం టారు టీడీపీ నేత సుధా దుర్గాప్రసాద్ అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ మరియు కడప మెగాభిమాని వెంకట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా సంస్థల అధినేత మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుధా దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా

కడప ప్రకాష్ నగర్ లోని జె.ఎస్.ఓ.ఎస్. చిల్డ్రన్స్ హెూమ్ నందు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల సేవా కార్యక్రమాలలో భాగంగా నాలుగోవ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణేష్, అంజి, పోలదాసు నాగరాజు, బాలు నాయక్, కుమార్ నాయక్, రాజేష్, గోపాల్ నాయక్, తరుణ్, రామ్ చరణ్, హర్షవర్ధన్, మురళీ పవన్ చందు, శివ, చరణ్, పండు, దినేష్, టీలు, లడ్డు, నాగార్జున, ప్రణయ్, మరియు ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రమాదపుఅంచున మైదుకూరు ఆర్టిసిబస్టాండ్ మీదుగా ప్రయాణించే ప్రయాణికుల ప్రయాణం. ఏవి.రమణ.



**మైదుకూరు (బ్రహ్మంగారి మఠం) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఆర్టిసి బస్టాండ్ ప్రయాణికుల ప్రా బంగణం పై షాపుపెచ్చులు నశించి పూర్తిగా ఊడి ఏ సమయంలో ప్రయాణికుల మీద పడతదో భయంగా ఉందని ఆర్టీసీ యాజమాన్యం వెంటనేనూతన ప్రయాణికుల ప్రాభంగనం ఏర్పాటు చేయాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. ఈరోజు రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కానగూడూరు రామ్మోహన్ ఆధ్వర్యంలో దెబ్బతిన్న ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన రైతు సేవా సమితి నాయకత్వంతో కలసిరమణ మాట్లాడుతూ మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఏర్పడి 32వ సంవత్సరం జరుగుతా ఉన్నదని బస్టాండ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి మరమతులకు నోచుకోకపోవడంతో బస్టాండ్ ప్రాబంగణం బిల్డింగులు అన్నీ కూడా ప్రమాదపు అంచున ఉన్నయని వెంటనే ఆర్టీసీ యాజమాన్యం నూతనప్రయాణికుల ప్రాభంగనాన్ని చేపట్టకపోతే ప్రజలతో కలిసి సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతు సేవా సమితి ఉద్యమిస్తుందని రమణ తెలిపారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో తిప్పాయపల్ల సుబ్రహ్మణ్యం, మిద్దె వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.



# శివయ్య గోపురం వద్ద పాము హల్ చల్

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 20**

నిత్యం రద్దీగా ఉండే శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య గోపురం వద్ద జర్రిపోతు పాము హల్ చల్ తో భక్తులు భయాందోళనకు గురై య్యారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఆలయ అధికారులు సమాచారం అందించారు.వెంటనే సంఘట స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు పామును చాకచక్యంగా పట్టుకొని గొనె సంచిలో బందించారు. అనంతరం రామాపురం అడవుల్లో సురక్షితంగా పామును వదిలేశారు. దీంతో భక్తులు గండం నుండి తప్పించుకున్నామని ఊపిరి పీల్చుకున్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి....ఏఓ సురేష్ కుమార్ యాదవ్

**రామకొండ గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహన.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ గ్రామంలో బుధవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు పంట నమోదు,పొలం పిలుస్తోంది కార్యక్రమాలను రైతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో సురేష్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 66000 ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 16 వేల ఎకరాలను మాత్రమే పంట నమోదును చేసినట్లు ఆయన తెలియజేశారు.రైతులందరూ తప్పకుండా పంట నమోదును చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ రైతులకు సస్యరక్షణపై పలు సూచనలను తెలియజేశారు.పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారులు సూచనలను పాటించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మసాలా శీను,ఎఫ్ఏ నాగరాజు,విఏఏ జాకీర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యుత్ సమస్యను పరిస్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీ వాంపల్లి చెరువు గ్రామంలోని విద్యుత్ సమస్యల వల్ల గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించిన విధ్యుత్ అధికారులు,ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

తమ గ్రామంలోని విధ్యుత్ సమస్య ను పరిష్కరించడంతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, పుటాల శివాయాదవ్, నాగిపోగు సుధాకర్, కోడూరు రాజు, కోడూరు సుధాకర్, తధితరులు పాల్గొనడం జరిగింది.

# సింగారెడ్డి రామచంద్రారెడ్డి బిజెపికి రామ్ రామ్

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కడప నగరంలో బీజేపీ కేంద్ర ప్రచార కమిటీ కన్వీనర్ సింగారెడ్డి రామచంద్ర రెడ్డి బీజేపీ కి ప్రాధమిక సభ్యత్వానికి, కేంద్రపచార కమిటీ కన్వీనర్ రాజీనామాచేశారు. గురువారం కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు రాజీపామా పంపించానన్నారు..గత 12 ఏళ్ళుగా బీజేపీ లో ఉన్నానని అంతకు ముందు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్ననన్నారు.సమాజ సేవలో బీజేపీ అండగా ఉంటుంది బీజేపీ లో చేరానన్నారు.చేరినప్పటి నుంచి అనేక మానసిక క్షోభకు గురయ్యా నని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్దానిక సమస్యలపై పోరాడాలన్న ఇబ్బందిగా ఉందన్నారు.పసుపు సమస్యలపై గతంలో ఆమరణ దీక్ష చేశానన్నారు.ఏపీ బీజేపీ లో దయనీయ పరిస్థితి ఉందన్నారు.రోజు రోజుకు ఓటు శాతం తగ్గుతూ వస్తుందన్నారు.ఏపీలో అధికారంలోకి రావాలన్న తపన ఏపి బీజేపీ నేతలకు లేదన్నారు..బీజేపీ లో కొందరు టిడిపి కొందరు వైసిపి.. కి చెందిన నేతలు మాత్రమే ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక్కడ ఏం చేయాలన్న రాష్ట్ర పార్టీ ముందుకు రాదన్నారు.సొంతగా బీజేపీ పోటీ చేసినప్పుడు 18 శాతం ఓటింగ్ ఉండిందని ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితుల్లో పార్టీ ఉందన్నారు. అలాగే భారతీయ జనతా పారీఇప్పుడు ఒక్క శాతానికి పడిపోయిందని ఎద్దేవ చేశారు.రాష్ట్ర పరిస్థితులు డిల్లీ పెద్దలకు విన్నవించా ననీ అయినా కూడా ఏమాత్రం వారి నుంచి కూడా స్పందన లేదని అన్నారు.నాలాంటి కరుడుగట్టిన బీజేపి వాదులకు ఇలాంటి పరిస్థితి అంతరాయం కలగడం చాలా బాధగా ఉంద ని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ లో స్వార్దంతో కూడుకున్న నాయకత్వం ఉందన్నారు.రెండు ప్రాంతీయ పార్టీలు బాధ్యతగా లేవని ఈ పరిస్థితుల్లో జాతీయ పార్టీలు బాగా పుంజుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అటువంటి పరిస్థితులు బిజెపికి ఉన్న ఆ వైపు అడుగులు వేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపిలో వ్యక్తులు మారిన ప్రతిసారి పరిస్థితి మారిపోతుందన్నారు.రాబోయే పదేళ్ళలో అత్యంత పేద రాష్ట్రంగా ఏపి ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు.ఇలాంటి పరిస్థితి లో పార్టీకీ రాజీనామా చేస్తున్నానని తన ఆవేదనని వెలిబుచ్చారు..ఏపిలో బానిస రాజకీయ బ్రతుకులు నడుస్తున్నాయన్నారుబీజేపి లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందన్నారు.ఏపిలో రైతుల పట్ల బీజేపి అవగాహనా లేదన్నారు.రాజకీయాల్లోకి బ్రోకర్లు, వ్యాపారస్తులు ఎంట్రీ ఇచ్చారని అసహనం వ్యక్తం చేశారు.ఒక్క సాఫ్ట్వేర్ కంపెనీ ఏపి లోకి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయంగా తిట్టుకోవడం తప్ప యువతకు ఉపాధి చూపలేదని సింగారెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తం చేశారు.

# విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు పట్టణంలోని స్థానిక అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని మైదుకూరు ఎమ్మార్వో రాజసింహ గారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు,రాహుల్ మాట్లాడుతూ.మైదుకూరు నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి దాదాపు వందల మంది విద్యార్థులు మైదుకూరు పట్టణంనికి చదువు అభ్యసించడానికి వస్తున్నారు, కానీ ఇంతవరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవటం దారుణం కావున జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హై స్కూల్ నందు సరేనా నీటి మౌలిక లేదు కావున పాఠశాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఉర్దూ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపల్ ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు విద్యార్థులకు కోసం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 6400 కోట్లు విడుదల చేయాలని,జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని, హాస్టల్స్ విద్యార్థులకు నెలకు 3 వేలకు మిస్ బిల్లులు పెంచాలని,జిల్లాలో హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని,ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, అర్హులైన వారికి తల్లికి వందనం 15000 ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ ఇవ్వాలని, మైదుకూరు పట్టణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం,అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా అధికారులు పరిష్కరించాలని విద్యార్థులకు విద్యను అందించే విధంగా చూడాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (%ూఖీ×%) ఎస్ఎఫ్ఐ గా కోరుతున్నాం, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్న, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్,విద్యార్థులు సుధీర్,తేజ పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన ర్యాలీ

**మద్దికేర:ఉదయం న్యూస్:**



జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవంపై బుధవారం రోజున అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిని లు మాట్లాడుతూ మలేరియా వ్యాప్తి ఆడ అనాఫిలిస్ అనే దోమ ద్వారా వ్యాపిస్తుందని సైంటిస్ట్ సర్ రోనాల్డ్ రాస్ ఆగస్టు 20వ తేదీన గుర్తించిన కారణంగా అదే రోజును వరల్డ్ మస్కిటో డే గా పాటించడం జరుగుతుందని,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని,దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, దోమల నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని ప్రజలకు ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ భాష, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ను కలసిన సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు

**కర్నూలు/తుగ్గలి:ఉదయం న్యూస్:**



కర్నూలు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ను కర్నూలు జిల్లా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు బుధవారం రోజున బొకే ను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వెల్ఫేర్ అసిస్టెంట్లు వారికి సంబంధించిన సీనియారిటీ లిస్టు త్వరగా తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రమోషన్ ఛానల్ విషయమై త్వరగా ఏర్పాటు చేయాలనీ కర్నూల్ జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులిశేఖర్ విజ్ఞప్తి చేశారు.దీనిపై డిడి స్పందిస్తూ కూడా స్పందిస్తూ ప్రతి ఒక్కరు కూడా వెల్ఫేర్ అసిస్టెంట్స్ అందరూ అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి మరియు మన డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ప్రవర్తనతో ప్రజలతో మెలగాలని సూచించారు.గత 6 సంవత్సరాల నుండి ప్రజలకు మంచి సేవలు అందుస్తూ ఉన్నామని,ఇక నుండి కూడా అదే నిబద్ధతో ఉంటామని డీడీకు వెల్ఫేర్ అసిస్టెంట్ లు తెలియజేశారు.వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ హనుమేష్,వెల్ఫేర్ అసిస్టెంట్లు సౌమ్య, లక్ష్మణ స్వామి,గోపాల్,హరీష్ రెడ్డి, రవీంద్ర కుమార్,ఉపేంద్ర,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి కి కళాత్మక విగ్రహాలు సిద్ధం

**శ్రీకాళహస్తి ఉదయం న్యూస్:**



వినాయక చవితి సందర్భంగా కళాకారుల కొంచెం నుండి చక్కటి రంగులను సింగారించుకున్న కళాత్మక వినాయకుని విగ్రహాలు వినాయక చవితి పండుగకు సిద్ధం అవుతున్నాయి. ఏడాదికి ఒకసారి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో సిద్ధం చేసే విగ్రహాలకు ఎనలేని గిరాకీ ఉన్నది. మట్టి విగ్రహాలు కన్నా ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో సిద్ధం చేసిన రంగు రంగుల వినాయక విగ్రహాలు అంటే శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు,అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఇష్టం. వినాయక చవితి అంటేనే వీధి వీధినా అందమైన ప్రధమ గణాధిపతి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడానికి పేద, ధనిక భేదము లేకుండా పోటీ పడుతుంటారు. వినాయక చవితి పండుగకు రకరకాల సైజుల్లో వినాయక ప్రతిమలకు రంగులు అలంకరించి వినాయక విగ్రహాలను విక్రయించటం చాలా ఏళ్లుగా కొనసాగుతూ వస్తుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ జాతీయ రహదారి ప్రక్కన వినాయక విగ్రహాలు అందరిని ఆకట్టుకునేలా రాజస్థాన్ చెందిన కూలీలు సిద్ధం చేస్తున్నారు

# ఉచిత విద్యుత్ బంద్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




నెలకు రూ. 200 కోట్లు భరించలేకపోతున్న ప్రభుత్వం లబ్ధిదారుల కోతకే మొగ్గు ఏ నెలలో అయినా ఒక్కసారి 200 యూనిట్లు దాటితే ఉచిత విద్యుత్ బంద్.ఇంట్లో ఒక శుభకార్యం జరిపినా చాలు, గృహ జ్యోతికి దూరం అవ్వనున్న పేదలువీలైనంత మందిని తగ్గించి, 20 లక్షల కుటుంబాలకే పథకం వర్తించేలా ప్రణాళిక.వేసవిలో 200 యూనిట్లు దాటిన ప్రతి ఇంటిని పథకం నుండి తొలగించాలని నిర్ణయంకొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల దరఖాస్తులను కూడా పక్కకు పెట్టిన ప్రభుత్వం,సబ్సిడీ భారం తగ్గించుకునేందుకు చర్చలు సరికొత్త నిబంధనలపై కసరత్తు.

# శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో...గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**మట్టివిగ్రహాలనే పూజించండి**
**యూత్ మీటింగ్ లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించండి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరగాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**వైయస్సార్ కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీకగా మన జిల్లా ప్రసిద్ధి చెందింది.. అన్ని మతాల ప్రజల సహకారంతో..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టివిగ్రహాలనే పూజించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే సౌండ్ సిస్టం ఏర్పాటుచేసుకోవాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్లను, సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. రిస్కీ బోట్స్ ను మేజర్ నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు..బారికేడింగ్, లైటింగ్, శానిటేషన్ చక్కగా ఉండాలని, అగ్నిమాపక యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, నిమజ్జనానికి వెళ్లే దారిలో, సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను ప్రణాళికాబద్దంగా ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో యువత పోస్ట్ చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యంగా యువతకు సెన్సిటివ్ సమస్యలపై స్పెషల్ మీటింగ్ లు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.ఇందులో యూత్ కమిటీలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా నిమర్జనం స్థలాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే నిమర్జనం జరిగే లాగా అధికారులు చూడాలన్నారు.డివిజన్ స్థాయిలో కోఆర్డినేట్ మీటింగ్ నిర్వహించాలన్నారు.

108, మెడికల్ క్యాంపులను ఏర్పాటు వైద్యాధికారులు ఏర్పాటు చేయాలన్నారు.మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ పంచాయతీలో ప్రాంతాల్లో వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై పూర్తి దృష్టి సారించాలన్నారు.కడప కు సంబంధించి విగ్రహ కమిటీలకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం అనావతిగా వస్తుందన్నారు జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా.. సంబంధిత అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని.. శాంతి కమిటీ సభ్యులను ఎస్పీ కోరారు.సెన్సిటివ్ ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ పూర్తి వివరాలు ఆన్లైన్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి పోలీస్ శాఖ ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదన్నారు. పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక ఉత్సవ పందిళ్ళ వద్ద కానిస్టేబుల్, హోంగార్డు మొదలైన భద్రత సిబ్బంది పర్యవేక్షణ తప్పకుండా ఉంటుందన్నారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గణేష్ ఉత్సవాలలో పోలీసు అధికారులను ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కడపలో దాదాపు 250, ప్రొద్దుటూరులో దాదాపు 150 సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బానెడ్ వీడియోలను అరికట్టాలన్నారు.మేజర్ ప్రాంతాల్లో డ్రోన్ గస్తీ నిర్వహించాలన్నారు.ట్రబుల్ సూటార్స్ లపై నిఘా ఉంచి బైండోవర్ చేయాలన్నారు.అన్ని మతాల వారు సహకరించి గణేష్ ఉత్సవాన్ని శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణలో శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సభ్యుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు జాన్ ఐర్విన్‌చంద్ర మోహన్, సాయి శ్రీ,కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి,పోలీసు అధికారులు,గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మునగా సతీష్, జనరల్ సెక్రటరీ కే.వి లక్ష్మినారాయన రెడ్డి, జిల్లా విహెచ్ పి అధ్యక్షుడు చెన్న కృష్ణా రెడ్డి, శాంతి కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కాల్స్ పై అవగాహన

**ఉదయం న్యూస్ :-గోనెగండ్ల**

కర్నూలు జిల్లా–గోనెగండ్ల కేంద్రమైన గోనెగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ పనులు బస్టాండ్, లక్ష్మీపేట ఏరియాలలో డిప్యూటీ %MPDO% అనంతషయన గారి ఆధ్వర్యంలో %ఈఓపీఆర్డీ% శ్రీమతి తిమ్మక్కగారు ఆకస్మికంగా పరిశీలించారు మరియు ప్రజలలో పరిశుద్ధమ్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూజారి హైమావతి పూజారి చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బంది మాలాంగ్, హరి కార్మికులు పాల్గొన్నారు

## 2025, సెప్టెంబర్ 1 నుంచి లెటర్స్ రెడ్ బాక్స్ ఉండదన్న వార్త

**సెలవు.. ఇక సెలవు అంటున్న ఉత్తరాల ఎర్ర డబ్బా**


**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



దశాబ్దాలుగా నిస్వార్థంగా నిశ్శబ్దంగా నిశ్చలంగా విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించదు. మన ముత్తాతలు, తాతలు, నాన్నల కాలం నాటినుంచి మన ఇళ్లకు దగ్గరలోనో, వీధి చివర్ల లోనో,పోస్ట్ ఆఫీస్ దగ్గర అభిమానం తో ఎదురు చూసిన నెచ్చెలి. ప్రేమలు ఆత్మీయత తో కూడిన వార్తలు మోసుకొస్తూ, తీసుకు వెళ్తూ సంధాన కర్తగా, సేవలు అందించిన స్నేహశీలి . ఆశల కబుర్లు మోసుకు వచ్చి మనస్సుల్లో సంతోషాల పంచిన మిత్రుడు నేను ఇక కనిపించను అంటే ఎలా ఉంటుందో ఊహించటం కష్టం . అది తెలియని ,చెప్పలేని బాధ.ఒకటా, రెండా చెప్పటానికి.సుదూర తీరాలలో ఉన్న బంధువులు, మిత్రులకు మన ఇంటిల్లిపాది విషయాలను మోసుకు వెళ్ళింది.అలాగే తీసుకు వచ్చింది. శుభ వార్తలు, పెళ్లి శుభా లేఖలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం వచ్చిందనే తియ్యని కబురు ఇలా ఎన్నో మోసిన సమ్మోహన పెట్ట ..ఎర్ర డబ్బా..కాదు కాదు..మన జీవనం కు లింకు లంకె కదా...ప్రేమికులకు హృదయ స్పందన... సరిహద్దు సైనికులకు తమ వారి నుంచి వచ్చే ఒక శ్వాస అయింది కదా. అప్పుడప్పుడు కన్నీటి వార్తలను కూడా దిగమింగి చేర్చింది. ఒక్కసారి చేతి ముని వేళ్ళతో తనలో జార విడిచిన తరువాత , తిరుగు సమాధానం వచ్చే వరకు వేచి చూడని వారు ఉండరు కదాబాబూ వీధి మూలన ఉన్న డబ్బాలో ఈ ఉత్తరం కాస్త వేసి రామ్మా ..అల్లుడు దగ్గర నుంచి ఉత్తరం ఏమైనా వచ్చిందా...అబ్బాయి ఏమన్నా ఉత్తరం రాశాడా..ఈ మాటలు పాత సినిమాల్లో నే వినిపిస్తాయి.కనిపిస్తాయి. అంతే కదా.ఇక ఆకాశవాణి, దూరదర్శన్, దిన, వార పత్రికలు అన్నీ తమ శ్రోతలు, ప్రేక్షకులు, పాఠకులకు కూడా జాబులు.. జవాబులు కార్యక్రమాలు,, శ్రోతల ఉత్తరాలు వంటి శీర్షికలు కు పేర్లు మార్చుకోక తప్పదు మరికాలం మారి కార్డు, ఇన్లాండ్ లెటర్ ,కవర్ అన్నీ మాయం. ఇవి లేక పోతే ఇక అవి వేసే ఎర్ర డబ్బా అవసరం పోయింది. అంతే ఇప్పుడు ఈ డబ్బా మాయం. మనము మరచి పోవటం కష్టమే. ఎందుకంటే ఇది మన హృదయ స్పందన గా ఉండేది కదా...లోహపు పెట్టే కానీ మనిషి తనం నింపుకున్నది. పైగా అందరి కష్టసుఖాలు, సంతోషాలు , అభిప్రాయాలు అత్యంత గోప్యంగా మోసిన పెట్టె . మామూలిది కాదు.. కవుల కలాల్లో , సినిమాల్లో , సాహిత్యం లో భాగమైంది కదా. ఇక అన్నీ పోస్ట్ చేయని ఉత్తరాలే . జీవన ప్రయాణం లో భాగమైన పెట్టే కదా...ఎలా మరచి పోగలం..సాధ్యమా.. సెప్టెంబర్ ఒకటి నుంచి కంటికి కనిపించక పోవచ్చు కానీ మన తరం జీవించి నంతా కాలం మన హృదయాల్లో మాత్రం
పదిలం కదా.ఏ సృజన శీలి సృష్టించా రో తెలియదు కానీ...చుక్క నీరు లోపలికి పోదు. గాలివాన కదపలేదు. కుంభవృష్టి అయినా, జోరు వర్షం అయినా , ముసురు పట్టినా, కొద్దిచెమ్మ కూడా తగల నివ్వదు. తల్లి సంకన చంటిపిల్లలు ను పెట్టుకుని కాపాడినట్లు చూస్తుంది. గాలికి బెదరదు.ఎగరదు. దానిలో కార్డు, ఇన్లాండ్ లెటర్, కవర్ వేయటం ఒక సరదా. వాటిని తీస్తున్నప్పుడు చూడటం అదో సరదా.

# మనం" గ్రేడ్" .. "మార్కుల "పేరెంట్స్ గా కాదు - మనం మన పిల్లల కు" గ్రేట్" పేరెంట్స్ మౌదాం"...... పి ఏ ఎ పి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



గొప్ప తల్లిదండ్రులు ఆరోగ్యకరమైన పిల్లల అభివృద్ధిని పెంపొందించే లక్షణాలు మరియు అభ్యాసాల కలయికను ప్రదర్శిస్తారని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపునిచ్చింది.
వారు సానుకూల సంభాషణ, భావోద్వేగ మద్దతు మరియు స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించడం, అదే సమయంలో పెరుగుదల మనస్తత్వాన్ని ప్రదర్శించడం మరియు వారి పిల్లల వ్యక్తిత్వాన్ని ప్రోత్సహించడం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తారు. కీలకమైన అంశాలలో చురుకైన శ్రవణం, ఆప్యాయత చూపడం, బాధ్యతను బోధించడం మరియు సానుకూల రోల్ మోడల్‌గా ఉన్నాయి. 1. సానుకూల సంభాషణ మరియు భావోద్వేగ మద్దతు:
–చురుకుగా వినడం:మంచి తల్లిదండ్రులు తమ పిల్లలను నిజంగా వినడానికి, వారి దృక్పథాలను అర్థం చేసుకోవడానికి మరియు వారి భావాలను ధృవీకరించడానికి ప్రయత్నిస్తారని ఎంఎస్ ధోని గ్లోబల్ స్కూల్ బెంగళూరు తెలిపింది.–ప్రేమ మరియు ఆప్యాయతను వ్యక్తపరచడం:శారీరక ఆప్యాయత (కౌగిలింతలు, ముద్దులు) మరియు మౌఖిక ధృవీకరణలు పిల్లలు సురక్షితంగా మరియు ప్రేమించబడ్డారని భావించడానికి సహాయపడతాయి.
–భావోద్వేగ మద్దతును అందించడం:
విజయాలను జరుపుకోవడం, ఎదురుదెబ్బల సమయంలో ఓదార్పునివ్వడం మరియు విజయాలపై ప్రేమ షరతు లేదని తెలియజేయడం చాలా ముఖ్యం.
–బహిరంగ సంభాషణ:
నియమాల వెనుక గల కారణాలను వివరించడం, ప్రశ్నలను ప్రోత్సహించడం మరియు బహిరంగ సంభాషణను పెంపొందించడం వల్ల పిల్లలు విలువలు మరియు సరిహద్దులను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని మెడిసిన్ నెట్ చెబుతోంది.
2. సరిహద్దులను నిర్ణయించడం మరియు బాధ్యతను ప్రోత్సహించడం:
–అంచనాలను స్పష్టంగా చెప్పడం:
వయస్సుకు తగిన నియమాలను ఏర్పాటు చేయడం మరియు వాటిని స్థిరంగా అమలు చేయడం వలన పిల్లల ఆరోగ్యం ప్రకారం నిర్మాణం మరియు భద్రత లభిస్తుంది.
–శిక్ష కాదు, క్రమశిక్షణ:
శిక్షపై మాత్రమే కాకుండా బాధ్యత మరియు తగిన ప్రవర్తనను బోధించడంపై దృష్టి పెట్టడం చాలా అవసరం.
–స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడం:
పిల్లలకు వయస్సుకు తగిన బాధ్యతలను ఇవ్వడం వల్ల వారు సామర్థ్యం మరియు స్వావలంబనను పెంపొందించుకుంటారు.
–గౌరవప్రదమైన సంఘర్షణ పరిష్కారం:
భిన్నాభిప్రాయాలను నిర్మాణాత్మకంగా ఎలా పరిష్కరించాలో పిల్లలకు నేర్పించడం విలువైన జీవిత నైపుణ్యం.
3. సానుకూల ప్రవర్తనను మోడలింగ్ చేయడం:
–సానుకూల రోల్ మోడల్‌గా ఉండటం:
పిల్లలు వారి తల్లిదండ్రుల చర్యలను గమనించడం ద్వారా నేర్చుకుంటారు, కాబట్టి నిజాయితీ, గౌరవం మరియు ఇతర సానుకూల లక్షణాలను ప్రదర్శించడం చాలా ముఖ్యం.
–తప్పులను అంగీకరించడం:
తప్పులను అంగీకరించడం మరియు క్షమాపణ చెప్పడం వల్ల పిల్లలు ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారని మరియు బాధ్యత తీసుకోవడం ముఖ్యమని చూపిస్తుంది.
–వృద్ధి మనస్తత్వాన్ని పెంపొందించుకోవడం:
పిల్లలు సవాళ్లను స్వీకరించడానికి మరియు ఎదురుదెబ్బల నుండి నేర్చుకోవడానికి ప్రోత్సహించడం వల్ల స్థితిస్థాపకత మరియు సానుకూల దృక్పథం పెంపొందుతాయి.
4. వ్యక్తిగతీకరించిన విధానం:
–తేడాలను అర్థం చేసుకోవడం:
ప్రతి బిడ్డ యొక్క ప్రత్యేక వ్యక్తిత్వం, బలాలు మరియు బలహీనతలను గుర్తించడం మరియు గౌరవించడం కీలకం.
–అన్వేషణను ప్రోత్సహించడం:
కొత్త అనుభవాలకు అవకాశాలను అందించడం మరియు పిల్లలు వారి ఆసక్తులను కొనసాగించడంలో మద్దతు ఇవ్వడం వల్ల వారి అభిరుచులను కనుగొనడంలో సహాయపడుతుంది.
–వ్యక్తిత్వాన్ని జరుపుకోవడం:
పిల్లలు వారి ప్రత్యేక ప్రతిభను మరియు బహుమతులను అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడటం వల్ల ఆత్మగౌరవం మరియు ఉద్దేశ్య భావన పెంపొందుతాయి.
5. స్వీయ సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన సంబంధాన్ని నిర్వహించడం:
–ఒత్తిడిని నిర్వహించడం:
తమ సొంత శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చే తల్లిదండ్రులు తల్లిదండ్రుల డిమాండ్లను నిర్వహించడానికి మరియు సానుకూల గృహ వాతావరణాన్ని సృష్టించడానికి బాగా సన్నద్ధమవుతారు.
–ఆరోగ్యకరమైన సంబంధాన్ని కొనసాగించడం:
మెడిసిన్ నెట్ ప్రకారం, బలమైన తల్లిదండ్రుల సంబంధం, ప్రేమతో కూడినదైనా కాకపోయినా, పిల్లలకు సురక్షితమైన పునాదిని అందిస్తుంది.
–నాణ్యమైన సమయానికి ప్రాధాన్యత ఇవ్వడం:
ప్రతి బిడ్డతో దృష్టి కేంద్రీకరించిన, ఆనందించే సమయాన్ని గడపడం, ఉమ్మడి కార్యకలాపాల్లో పాల్గొనడం మరియు సంబంధాన్ని పెంపొందించడం బలమైన బంధాలను నిర్మించడానికి చాలా అవసరం.
ఈ లక్షణాలు మరియు అభ్యాసాలను నిరంతరం ప్రదర్శించడం ద్వారా, తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధి మరియు శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే పోషణ వాతావరణాన్ని సృష్టించవచ్చునేది.మా అభిప్రాయం. –

## ఆనాటి జ్ఞాపకాలు.... నేడు ఏమైపోయాయో.....

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



అలనాటి జ్ఞాపకాలు ఇప్పుడు ఏమైపోయాయని ... కొందరు ముఖ్యమైన టిడిపి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. మా నాయకుడు గెలిస్తే చాలు, మమ్మల్ని గుర్తిస్తే చాలు ,మాకు ఎటువంటి ఆదాయాలు అవసరమే లేదు, కేవలం మమ్మల్ని కార్యకర్తలుగా గుర్తించి అభిమానిస్తే, చాలనుకునే తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు కొందరు మంగళవారం ఓ విన్నపాన్ని సోషల్ మీడియాలో విడుదల చేశారు.మారింది నాయకులా... పార్టీ అభిమానులాఅభిమానుల్లో అదే పసుపు జెండా... అదే అభిమానం... ఎప్పుడూ కొట్టుమిట్టాడుతూనే ఉంటుంది.రోజుకో పార్టీ మారే నాయకులకేనా ..పలకరింపు నిజమైన పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఉండగా అంటూ వారు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.మా నాయకుడు గెలిస్తే... మనం గెలిచినట్లే అని పార్టీకోసం తమ వంతు సహకారం చేసిన... చిన్న చిన్న పార్టీ అభిమానులు... ఇప్పుడు ఎక్కడ ఉన్నారు... వారిని పలకరించే నాయకులు ఏమైపోయారు నాయకులకు ఇప్పుడు అటువంటి కార్యకర్తలు గాని అభిమానులు గాని అవసరమే లేదనుకుంటా అనుకుంటున్నారేమో అని అనుమానం లేదు. మాలాంటి నిజమైన కార్యకర్తలకు అంటూ నిస్తేజమైన మనసుతో బాధపడుతున్నారంటంలో అతిశయోక్తి మాత్రం లేదు.నాకు ఈ ఫోటో ఒక తీపి జ్ఞాపకం మాత్రమే... అభిమాని కోరుకునేది పలకరింపు... మాత్రమే అలాగే వారి ఆప్యాయత అనురాగాలను మాత్రమే కోరుకుంటాం తప్ప మాకు ఇంకేమాత్రము అవసరం లేదనడం కూడా నిజం అయితే నాయకులు కోరుకునేది... ఆదాయం...గుర్తింపు...మైదుకూరు శాసన సభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు బ్రహ్మంగారి మఠం లోని సహకార బ్యాంకు చైర్మన్... ప్రమాణ స్వీకారం కు విచ్చేయుచున్న మన ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారికి సాదర స్వాగతం పలుకుతూ ఉంటామంటూ తన నిరాశ నిస్పృహలను వ్యక్తం చేస్తూ ఉంటున్న ఓ నిజమైన కార్యకర్త తన ఆవేదనతో ఇప్పటి నిజమైన మాలాంటి కార్యకర్తలను గుర్తించాలంటూ ఎమ్మెల్యేకు స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ నాలాంటి కార్యకర్తలు ఎందరో ఎందరెందరో మరెందరో ఉన్నారని వారందరూ నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారని కేవలం మీ నుంచి ఆప్యాయత అనురాగం మాత్రమే మేము కోరుకుంటున్నాము అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మీ అభిమానిగా సారే రామానాయుడు సామాన్య కార్యకర్తగా విన్నవిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్నం భోజనాన్ని వెంటనే అమలుచేయాలి.

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




రాష్ట్రంలో ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో కూడా ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు మధ్యాహ్న భోజన పథకం ను అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 39 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి,అందులో దాదాపు 8714 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ సహాయం తో నడుస్తున్న ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో అమలు చేయాలనీ మరియు ఉచిత పాఠ్య పుస్తకాలు అందించాలని కోరారు. ప్రభుత్వ అనుబంధ సంస్థలుగా గుర్తింపు పొందిన ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులేనని, ఈ రెండు పథకాలు అమలు చేయడం వల్ల విద్యార్థులు చదువులలో మరింత ఆసక్తి కనబరిచి ముందుకు వెళ్లడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సహాయంతో నడుస్తున్నఎయిడెడ్ పాఠశాలలలో కూడా ఈ రెండు పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మాత్రం ఈ రెండు పథకాలను అమలు జరపకపోవడం ఎయిడెడ్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం అన్యాయం చేసినట్లేనని తెలుస్తోంది అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుపేద విద్యార్థులు చదివే ఎయిడెడ్ జూనియర్ కళాశాలకు మధ్యాహ్న భోజనం మరియు పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు వెంకీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహకార బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సాంబశివారెడ్డి...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సోమిరెడ్డిపల్లి సహకార సంఘం అధ్యక్షులుగా ఎల్లటూరు సాంబశివారెడ్డి నేడు అనగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం కాంప్లెక్స్ లోని సోమిరెడ్డి పల్లె సహకార సంఘం కార్యాలయం నందు 12.30 గంటలకు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విచ్చేయుచున్నారు.ఈ సందర్భంగా కాబోయే చైర్మన్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ నా ప్రమాణ స్వీకారానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు,రైతులు, బంధువులు అందరూ కూడా తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

# ఆ మంత్రుల పేషీలు అవినీతిమయం...!?

**ఉదయం న్యూస్**

ఏడాదిన్నర క్రితం బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు చాలా ఆశలే పెట్టుకున్నారు. వారి ఆశల్లో కొన్నింటిని ప్రభుత్వం నెరవేరుస్తోంది. గత ప్రభుత్వం కంటే..ఈ ప్రభుత్వ పాలన బెటర్‌గా ఉంటుందనే ప్రజలు వారికి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రభుత్వం పాలన నిర్వహిస్తోంది. దీనిపై ఎవరికీ పెద్దగా ఫిర్యాదులు లేవు. అయితే..అవినీతి విషయంలో మాత్రం ప్రజల నుంచి, అధికార పార్టీ కార్యకర్తల నుంచి బహిరంగంగానే ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల అవినీతిపై ప్రజల్లో భారీ ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కొందరు ఎమ్మెల్యేలు బరితెగిస్తున్నారని, రేపన్నదే లేదన్నట్లు దోపిడీకి పాల్పడుతున్నారని, మరి కొందరు అసాంఘిక, అనైతిక వ్యవహారాలు చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. వీరు ఇలా ఉంటే..మంత్రులుగా వెలగబెడుతోన్న కొందరు మంత్రులు ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారు. గత ప్రభుత్వంలోని మంత్రుల వద్ద ఓఎస్డీలుగా, పిఎస్‌లుగా, పిఆర్ ఓలుగా పనిచేసిన వారే ఇప్పుడూ ఆయా మంత్రుల వద్ద మళ్లీ చేరి..ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొందరు మంత్రుల పేషీలు అవినీతికి చిరునామాగా మారిపోయాయనే విమర్శలు ఉన్నాయి. గతంలో వైకాపాలో ఉండి, ఆఖరు నిమిషంలో టిడిపిలో చేరి మంత్రులుగా పనిచేస్తోన్న మంత్రుల పేషీపై పదే పదే అవినీతి ఆరోపణలు వస్తున్నాయి.

రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే జిల్లా నుంచి మంత్రిగా ఉన్న మంత్రి పేషీలో అవినీతి తాండవిస్తోంది. సదరు మంత్రిగారి పేషీలో ఓఎస్టీగా ఉన్న వ్యక్తి అవినీతికి మారుపేరుగా పేరు తెచ్చుకున్నారు. గతంలో ఆయన చరిత్ర అంతా అవినీతిమయమే. అయినా సదరు మంత్రి ఆయనను ఏరికోరి తెచ్చుకుని పేషీని అప్పచెప్పారు. అయితే..సదరు ఓఎస్టీ ఇష్టారాజ్యంగా ప్రతి పనికి లెక్క గట్టి వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సదరు మంత్రి సౌమ్యుడు, నెమ్మదస్తుడనే పేరు ఉన్నా సదరు ఓఎస్టీ వల్ల ఆయనకు చెడ్డపేరు వస్తోంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే సదరు మంత్రి పదవి పోవడం ఖాయమని, దీనికి సదరు ఓఎస్టీనే కారణమవుతారనే చర్చ సచివాలయంలో జరుగుతోంది. ఇది ఇలా ఉండే ఇప్పుడు నెల్లూరు లేడీ విషయంలో జరుగుతోన్న రచ్చ అంతా ఇంతా కాదు. సదరు మంత్రి పేషీ వ్యవహారాలు కూడా అంత బాగాలేవు. రాజకీయంగా సదరు మంత్రి హుషారుగా ఉన్నా..పాలన విషయంలో మాత్రం అంతంతమాత్రమేనని, మంత్రి పేషీ మాత్రం అవినీతిలో మునిగిపోయిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈ శాఖకు సంబంధించి రెండు మూడు సార్లు వివాదాలు జరిగినా..ఆ పేషీ తీరు మాత్రం మారలేదు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ మంత్రి పేషీ అవినీతి గురించి ప్రధాన పత్రికల్లో తాడికాయంత అక్షరాలతో వార్తలు వచ్చాయి. అయితే..సదరు మంత్రి దాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా..ఎవరు నీతిమంతులు అన్నట్లు లోకేష్‌ను, చంద్రబాబును ఉద్దేశించి వ్యగ్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇక వైకాపా నుంచి టిడిపిలో చేరి మంత్రి అయిన సీనియర్ మంత్రి వ్యక్తిగతంగా మంచివారనే పేరుంది. అయితే ఆయన పేషీలోని అధికారి మాత్రం ఇష్టారాజ్యంగా అవినీతి చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. తెలంగాణకుచెందిన ఆయనను ఇక్కడకు తీసుకువచ్చి పేషీ అప్పచెప్పారని, ఇక ఆయన తనకు ఎదురులేదన్నట్లు వ్యవహరిస్తున్నారంటున్నారు. రాయలసీమకు చెందిన ఇద్దరు మంత్రుల పేషీలు కూడా ఇలానే తయారయ్యాయి. మరో మహిళా మంత్రి పేషీ కూడా అవినీతి తాండవిస్తోంది. మొత్తం మీద...మెజార్టీ మంత్రుల పేషీల్లో వ్యవహారాలు అంత బాగా లేవని, ఇంటిలిజెన్స్ ఇప్పటికే ప్రభుత్వాన్ని హెచ్చరించిందనే వార్తలు వస్తున్నాయి. అయితే..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఎవరిపైనా చర్యలు తీసుకోకపోవడంతో..వారు..మరింతగా బరితెగించారని, తమను అడ్డుకునేవారు లేరన్నట్లు వ్యవహరిస్తున్నారంటున్నారు. జగన్ ప్రభుత్వంలో కూడా ఇంత బరితెగింపులేదని అంటున్నారంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తగు చర్యలు తీసుకోకపోతే జరిగే నష్టం అంతా ఇంతా కాదు.

# నూతనంగా నిర్మించిన సిఏఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రారంభోత్సవం వరకు మిగిలిన చిన్నచిన్న పనులు పూర్తిచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సిఏఆర్ హెడ్ క్వార్టర్ సందర్శించి మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హౌసింగ్ బోర్డ్ ఏఈ సుధాకర్ మరియు పోలీస్ అధికారులకు సూచించారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్ సువిశాలంగా 10,000 ఎస్ఎఫ్టి తో నిర్మించడం జరిగిందన్నారు, గ్రౌండ్ ఫ్లోర్ లో ఆయుధాల గది, స్టోర్ రూమ్, ఎంటిఓ ఆఫీస్, వర్క్ స్టేషన్, ఆర్ఐ అడ్మిన్ రూమ్స్ కలవు.
10,000 ఎస్ఎఫ్టి ఫస్ట్ ఫ్లోర్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీలు ఛాంబర్స్, నాలుగు ఆర్ఐ చాంబర్స్, ఆర్ఎస్ఐ వర్క్ స్టేషన్స్, ఉమెన్ రెస్ట్ రూమ్, అధికారులందరి వర్క్ స్టేషన్ తో విశాలంగా నిర్మించడం జరిగింది దాదాపు నిర్మాణం పూర్తయింది చిన్న చిన్న పనులు ఉంటే త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, కార్తీక్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీ నితిన్, రాష్ట్ర పోలీస్ సంఘము ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాలకు పర్మిషన్ తీసుకోవాలిఎస్సై అభిలాష్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన policeportal.tspolice.gov.in పోర్టల్ లో ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని కోహెడ ఎస్సై అభిలాష్ ఒక ప్రకటనలో అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని అన్నారు. పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తెలంగాణలో మరో రెండు విమానాశ్రయాలు!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో విమానయాన రంగం కొత్త ఊపు అందుకోబోతోంది వరంగల్, ఆదిలాబాద్‌లలో నిలిచిపోయిన విమానాశ్రయ ప్రణాళికలు ఇప్పుడు మళ్లీ కదలికలు మొదలుపెట్టాయి. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏఏఐ,ఈ రెండు నగరాల్లో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను వచ్చే రెండేళ్లలో అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.
ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూసేకరణ దాదాపు పూర్తయింది. 253 ఎకరాల భూమికి రూ.205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పట్ల తన కట్టుబాటును స్పష్టంగా చూపించింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి మొదట చిన్న విమానాలకే పరిమితం చేయాలనుకున్నారు. కానీ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏఏఐ పెద్ద విమానాలు, కార్గో ఫ్లైట్లకూ సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. అంటే ఏ320, బోయింగ్ 737 లాంటి వాణిజ్య విమానాల రాకపోకలకు కూడా ఈ ఎయిర్‌పోర్ట్ సిద్ధమవుతుందన్నమాట.
ఈ ఏడాది చివర్లోనే పనులు ప్రారంభించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. వరంగల్ అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఇక ఆదిలాబాద్‌లో ఇప్పటికే 362 ఎకరాల వాయుసేన స్థలం ఉంది. దానిని వినియోగించుకుంటూ మిగతా భూసేకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఏఏఐ వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ ఎయిర్‌పోర్టును కూడా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం 2027 జూన్ నాటికే పనులు పూర్తయ్యేలా కసరత్తు చేస్తుండగా, కేంద్రం డిసెంబర్ వరకు గడువు పెట్టినట్లు సమాచారం. రెండు ప్రాజెక్టులు పూర్తైతే తెలంగాణలో వాయు ప్రయాణం మరింత విస్తరించనుంది. వరంగల్ విమానాశ్రయానికి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యం ఉంది. నిజాం కాలంలోనే ఇక్కడి నుంచి విమానాలు ఎగిరాయి. భారత్ చైనా యుద్ధ సమయంలో కీలకమైన సేవలు అందించాయి.
కానీ గత మూడు దశాబ్దాలుగా ఈ ఎయిర్‌పోర్ట్ మూతపడే ఉంది. ఇప్పుడు మళ్లీ పునరుద్ధరించాలనే ప్రయత్నం విజయవంతమైతే, వరంగల్ వాసుల కల నిజమవుతుంది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌కి ఈ ప్రాజెక్టు కొత్త ఊపును తీసుకురానుంది. ఈ రెండు విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తే, తెలంగాణలో పర్యాటకానికి, వాణిజ్యానికి, పరిశ్రమలకు పెరుగుదల ఖాయం.ప్రత్యేకంగా వరంగల్‌లో ఐటీ, ఎడ్యుకేషన్, హ్యాండ్లూమ్ రంగాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. ఆదిలాబాద్‌లో ఖనిజ, అటవీ సంపద ఆధారిత వ్యాపారాలకు కొత్త అవకాశాలు లభిస్తాయి. మొత్తానికి ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణ రవాణా రంగానికే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త రెక్కలు ఇస్తాయని చెప్పొచ్చు.

## బద్వేలు అర్బన్ సిఐ గా లింగప్ప

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ అర్బన్ సిఐగా లింగప్ప బాధ్యతలు చేపట్టారు ఈయన జమ్మలమడుగు నుంచి బద్వేలు రావడం జరిగింది బద్వేల్లో అర్బన్ సీఐ గా పనిచేసిన
రాజగోపాల్ పొద్దుటూరు ట్రాఫిక్ సీఐగా బదిలీ అయ్యారు

# అందరం ఆలోచించాలి - ప్రగతి సాధించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఆవేదన

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



,ప్రజలు పార్టీ వర్గాలుగా మారిపోయారు కనుక ప్రగతి శూన్యం చంద్రన్న ఏమి చేసినా కరెక్టే.. జగనన్న ఏమి చేసినా కరెక్టే అంటున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షమోడు అంటారు.ఇప్పటికీ వారి మీద వీరు వీరి మీద వారు ఆరోపించుకోవడం తప్ప పరిష్కారానికి కృషి చేయరు.రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం గురుతర బాధ్యతలైన ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీ,రాజధాని కోల్పోయాము.ఉదాహరణకు కడపలో మంచినీటి శాశ్వత పరిష్కారం కూడా 50 కోట్లతో 2004 – లో మొదలై 2024 వరకు 500 కోట్లకు రూ.. పెంచుకుంటూ పోతున్నారే తప్ప పరిష్కారం చూపించలేకపోయారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన చిన్న రిజర్వాయార్ (నీటి సరఫరా వ్యవస్థ )20 ఏళ్లవుతున్నా పూర్తి చేయలేకపోతున్నారు. తమ ప్రభుత్వ హయంలోనే చిన్న ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు లేరు అన్నది వాస్తవం. ఒక్కసారి ప్రత్యేక తెలంగాణ పరిశీలిస్తే కేసీఆర్ హయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు, నూతన సచివాలయం నిర్మాణం పూర్తి చేశారు. ఇవికాక ఎన్నో ఉన్నాయి. చిత్తశుద్ధి లేని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల స్వార్థ రాజకీయాలతో ప్రగతి సాధించలేకపోతున్నాము.40 ఏళ్ళ అనుభవ శీలీ.. చంద్రన్న.జగనన్న ఒక అమ్మవడి ఇస్తే శ్రీలంక అయిపోయిందని చెప్పి తాను నాలుగు ఆపై తల్లికి వందనం ఇస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తే శ్రీలంక కాకుండా లండన్ అవుతుందా.? అంటే ప్రజల దృష్టిలో జగనన్నను రాక్షసుడుగా చూపించడమే ప్రజలు గమనిస్తున్నారు. . పైపెచ్చు నాడు జగనన్న చేశాడు నేడు చంద్రన్న చేస్తూ,ప్రజలను పార్టీ వర్గాలుగా మార్చేశారు ఇంతకంటే ఏముంది. ప్రతిదీ రాజకీయం చేస్తే ప్రగతి అసాధ్యం. ఎదుటి వాడు ఒక చెంప మీద కొడితే ఇతడు రెండో చెంప చూపిస్తే దేవుడు అవుతాడు. ఇతడు ఎదుటివాడి రెండు చెంపలు పగలగొడుతూ దేవుడు అంటే ఎలా.? నాడు వారు చేసిందే వీరు నేడు చేస్తే వారు వీరు ఇద్దరు ఒకటే.! పరస్పర ఆరోపణలు మాని ప్రజాసంక్షేమం,ప్రగతి పాలన అందించినపుడే ప్రజానాయకులవుతారు.

## బోధనకు దూరం చేసేందుకే పరీక్షా విధానంలో మార్పులు.

యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపణ.


**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసేందుకే పరీక్ష విధానంలో మార్పులు చేపట్టి, బుక్ లెట్ అసెస్మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టారని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపించారు.బుధవారం ఉదయం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి పూర్తిగా మినహాయించాలని, ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల విధానాన్ని పాత పద్ధతిలోనే నిర్వహించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేశారని, ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసర మంటూ యాప్ లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ ఒత్తిడి సరేసరని, యాప్ ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్ లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారని క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేక పోతున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్లో సిలబస్ లో లేని ప్రశ్నలను ఇచ్చి విద్యార్థులను గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టడంతో పాటు మా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు పరీక్షల్లో రావనే అపవాదు వస్తున్నదని తెలిపారు.ఒకటో తరగతి విద్యార్థులు పేరాగ్రాఫ్ చదివి ప్రశ్నలకు జవాబులు తెలియజేయమనడం వారి స్థాయిని దృష్టిలో ఉంచుకోకుండా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అందజేసిన అసెస్మెంట్ పుస్తకాలలో విద్యార్థుల కన్నా ఉపాధ్యాయులకే ఎక్కువ రాత పని ఉండేవిధంగా తయారు చేశారని, వందల మంది విద్యార్థులు ఉన్నచోట ఒక ఉపాధ్యాయుడు ఇలాంటి కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో అర్థం కాని గందరగోళ పరిస్థితులలో ఉపాధ్యాయులు పూర్తిగా బోధనకు దూరమవుతున్నారని తెలిపారు. పరీక్షలు విద్యార్థులు రాస్తున్నారా? ఉపాధ్యాయులు రాస్తున్నారా? అన్న ప్రశ్న నేడు పాఠశాలల్లో నెలకొని ఉందని, అసంబద్ధ నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చడం సరికాదని, విద్యా రంగంలో ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో ఉపాధ్యాయులు బోధనకు పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందనితెలిపారు. పరీక్ష విధానం పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, గోపీనాథ్, శివకుమార్ రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో విచ్చలవిడిగా మట్కా కేంద్రాలు... పట్టించుకోని అధికారులు...

**తాడిపత్రి ఆగస్టు 20 (ఉదయం న్యూస్):**



తాడిపత్రి పట్టణంలోని పప్పూరు రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి మాన్యం కాలనీ, పీర్ల మాన్యం కాలనీ, హరిజనవాడ కాలనీలలో విచ్చలవిడిగా మట్కా కేంద్రాలు వెలువడుతున్న పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆయా కాలనీలకు చెందిన మహిళలు కుటుంబ సభ్యులు కూలీ పని చేసి సంపాదించిన సొమ్మంతా మట్కా ఆడి తగలేడుతున్నారని కాలనీకి చెందిన మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు మట్కా కేంద్రాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం నాడు మహిళలు పోలీస్ అధికారులను కోరుతున్నారు. కష్టపడి పనిచేసిన సొమ్మంతా మట్కాకే పోతుంటే తమ జీవనం ఎలా కొనసాగించాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మట్కా కేంద్రాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటేనే తమ బతుకులు బాగుపడతాయని కాలానికి చెందిన మహిళలు అధికారులను కోరుతున్నారు.

## బీసీల సత్యాగ్రహ దీక్ష విజయవంతం చేయండి:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే, అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ నమోదు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్లాలని ప్రభుత్వం ఘర్షణ పద్ధతి కాకుండా, ప్రత్యామ్నాయ పద్ధతిలో ఆలోచించి రిజర్వేషన్ పెంచే న్యాయ మార్గాన్ని ఆలోచించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు కోరారు.
కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి, ధర్నాలు చేస్తే సరిపోదు బీసీ సంఘాలు ప్రజా సంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీల రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంతో సానుకూలంగా ఉండి.. అఖిలపక్షంలో అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించి సాధించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ఈనెల 25 తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో చేపట్టనున్న బీసీల సత్య గ్రహ దీక్షను విజయవంతం చేయాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు పిలుపునిచ్చారు.

## గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయం ముందు వికలాంగుల ధర్నా

**ఉదయం న్యూస్:-**




కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దివ్యాంగులు ఆవేదనతో ధర్నా చేపట్టారు. పుట్టుకతోనే వికలాంగులుగా ఉన్నా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని అర్హతలు ఉన్నా జీవనాధారం ఒక్కటే వికలాంగుల పింఛన్ అయినా%ౌటిడిపి%–%కూటమి చంద్రబాబు ప్రభుత్వం పింఛన్‌లను తొలగించడం వల్ల నిరాధారులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ రోజు గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కూర్చున్న వికలాంగులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “మాకు న్యాయం చేయాలి మా పింఛన్‌లు వెంటనే తిరిగి ఇవ్వాలి” అంటూ నినాదాలు చేశారు.“కాళ్లు లేవు%ౌ% కళ్లూ లేవు చేతులూ పనిచేయవు%ౌ% జీవనాధారం పింఛన్ మాత్రమే అది కూడా తీసేశారు.”“మా కష్టాలు చూసే ప్రభుత్వం ఎక్కడుంది?”“పాలన అంటే బలహీనుల్ని రక్షించడమే కానీ, పింఛన్ కట్ చేయడం కాదు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,